ఆంధ్ర దేశంలోని మా అభిమాను లందరికీ హృదయ పూర్వకమైన అభినందనములు.

ఎం. దామోదరచెట్టి అండ్ బ్రదర్స్
M. Dhamodara Chetty & Bros
100 & 80 వ నంబరులో, కిట్టినాయు మేలురకం చేనేత కోయంబత్తూరు చీరలు ఆధునికమైన బార్డర్లలోను, డిజైనులలోను తయారుచేయువారు.
ఒప్పనకారి వీధి, కోయంబత్తూరు.
Oppanakara Street,
Coimbatore

ఆంధ్ర దేశమందలి మా అభిమాను లందరికీ నూతన సంవత్సరమున హృదయపూర్వకమగు అభినందనలు అందజేయుచున్నాము.

* ఆందమైన ఆధునికమగు డిజైను లలోను.
* ఆకర్షణీయమైన బార్డరులలోను
* చాయ వెలవని కిట్టి రంగులలోను

మనుష్యులలో గల గ్యారంటీతో గల ఎన్. ఎం. ఆర్. చీరలను మాకు వ్రాయండి.

ఎన్. ఎం.
రామలింగంచెట్టి అండ్ కో
చేనేత చీరలు తయారుచేయువారు
11/23 లింగప్పచెట్టివీధి, కోయంబత్తూర్

ఎన్నడు మరువకుడు!

"జాతివర్తి వైద్యం" నె.ఎ.శుక్రపాండవ, క్షయమీద కాళ్ళకు నంజు, నె. బి. పవామేహ పొడ, పుండ్లు కంతెలు, ముక్కుతో పక్కుకు, నె. సి. శ్వాసకాస, ఆయానం, గుండెదడ బరువుకు 106 నం॥ పైనుండి ప్రణాదరణ పొంది గ్యారంటీగావని చేయుచున్నవి. హెడ్డ ఏనః శ్రీ రామశోగి

ప్రాచీనాంధ్రాయుర్వేద దాతవ్యాలయం. వైద్య శిరోమణి యిందన రామశోగిగారి కు॥ శ్రీరాముడు అండ్ సన్స్, జాటివర్తి (వయా) గొల్లప్రోలు, తూర్పు గోదావరిజిల్లా. వివరములకు ఇక్కడకే వ్రాయవలెను.

BCM
ఎలాస్టిక్
మాంటిల్సు
ఉపయోగించండి.

శ్రేష్ఠమైన రకం, తక్కువ ధర, దీర్ఘకాలం మన్నునది, గ్యారంటీకలది.
తయారుచేయువారు:
బెంగుళూరు కెమికల్
మల్లేశ్వరం, బెంగుళూరు-3.

బహుమతి రు. 500
(గవర్నమెంటు రిజిస్టర్డు)
తెల్ల వెంట్రుకలను పోగొట్టును
రంగులను చూచి మోసపోవద్దు అది తాత్కాలికము మా నువాసన గల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను పల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చలవనిచ్చును "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బులు రానీయదు. "జ్ఞాపకశక్తి" ని, కంటి చూపును వృద్ధిచేయును బొద్దిగా నెరసి వుంటే ఒక సీసా రు. 3-8-0, 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0, 3 సీసాలు రు 12/- పూర్తిగ నెరపివుంటే ఒక సీసా రు 7/-లు. 3 సీసాలు రు 18/-లు ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-
VISHWANATH LABORATORS,
P.O. Kartisarai (Patna).

ఉగాదికి ప్రత్యేకంగా చిన్నకథ

★వంచన★

శ్రీమతి
కె. రామలక్ష్మి

చిన్న పట్టణాన్ని వదలి పెద్ద పట్టణానికి ఎవరూ తోడు లేకుండా రావడం ప్రభకి యిదే మొదటిసారి. ప్రభ చిన్నతనంలో ఎన్నోసార్లు అనుకొనేది—ఒక్కరైనీ అమ్మా నాన్నా ఎక్కడికేనా వెళ్ళవిస్తే బాగుండునని. కాని అమ్మదీ నాన్నాదీ వింతతత్వం. అమ్మదీ నాన్నదీ వింత పోకడలు. అదపిల్ల ఒక్కత్తీ ఎక్కడికేనా వెడుతుందంటే భయం. వెళ్ళనిచ్చి చూద్దామంటే భయం. వెడితే ఎలా గుంటుందోననీ, వెళ్ళనిస్తే బాగుండునని ప్రభ కోరిక ఆ కోరిక నాన్న బ్రతికి వున్నన్నాళ్ళూ అలాగే వుండిపోయింది. నాన్న ఆ సాధ్యుడు. అమ్మని ఎలాగేనా ఒప్పించవచ్చు. నాన్నచేత వూ అనిపించే నరికి తలప్రాణం తోకకి వస్తుంది. అందుకే అమ్మ తిరిగి ప్రభనే కోప్పడేది. ప్రభ అమ్మను వేడించుకుతింటేమాత్రం ఏం లాభం? ఏం చేస్తుంది అమ్మమటుకు? అమ్మకి కూతురి కోర్కె తీర్చాలనివున్నా నాన్న దండిస్తాడేమో నని భయం. అందుకే ఆ ఇల్లో జైలులాగా, అమ్మా తనూ జైదీలులాగా, నాన్న జైలరులాగా అనుకొనేది ప్రభ. మనుషులైన ఈ ఇద్దరినీ వదిలి, అన్నీ బంధాలూ తెంచుకొని నాన్న ఈ లోకం విడిచిపెట్టాడు. అమ్మనీ అందరూ ఓదార్చేవాళ్లే. కాని ఎక్కడో మహా విద్వాంసులకుకాని పట్టుపడని అపస్వరంలా అమ్మమీద ఏదో దోషమున్నట్లు లీలగా సూచిస్తుండేవారు. చుట్టాలు, తెలిసినోళ్లు. నాన్న జీవితం ముగియడానికి అమ్మకాదే కారణం! అయినా అమ్మ ఎక్కడో సతి సావిత్రీ, భక్త తులసీ కాలేకపోయిందని వాళ్ళ బాధ. పాపం అమ్మేం చేస్తుంది? ఎవరూ చూడకుండా కళ్ళు తుడుచుకుంటుంది. ఏమి టీ అమ్మ పిచ్చి అనిపించేది ప్రభకి. నాన్న చనిపోయాడంటే ఏదో మహాదవకాశం లభించినట్లు అనిపించేది ప్రభకి. అలాంటిది అమ్మెందుకు బాధపడుతుంది? ధైర్యంగా వూనిలేనా తీసుకోనీయని నాన్న, ఎన్నడూ అమ్మతో పరదాగానేనా మాట్లాడని నాన్న, జైల్లో పెట్టినట్లు ఆట్టే పెట్టకపోతే ఆడ పిల్లలు చెడిపోతారని తమ ఉత్సాహాన్నంతా చల్లార్చిన నాన్న చనిపోతే ఏమిః—అనిపించింది ప్రభకి. కాని అమ్మమటుకు అలా అనుకోవడంలేదు. అమ్మ పూర్వకాలపుది, భర్త లేని హిందూ స్త్రీ బ్రతుకే వృథా అని అమ్మ నమ్మకం. నాన్నగారి మృతితోపాటే అమ్మజీవితంలో ఆశలు మృతి చెందాయి. అమ్మ దృష్టిలో తన బాధ్యత ఒక్కటే యిప్పుడు: ఈ ప్రభని ఏ అయ్య చేతిలోనో పెట్టేసి తాను నిశ్చింతగా మృత్యు దేవత ఆహ్వానంకోసం ఎదురుచూడడం. ఈ లక్ష్యశుద్ధికోసం అమ్మ ఆహర్నిశలూ ఆలోచిస్తూనే వుంటుంది. ప్రభకిమటుకు హాయిగా వుంది. పీడి అరుగుమీద నుంచుని వచ్చేపోయే వాళ్ళని చూస్తూ హాయిగా కాలక్షేపం చేద్దామంటే కళ్ళుకిమిచూసే నాన్న లేరు. అందుకే హాయిగా అరుగుమీద నుంచునేది. ఎవరు యీ పక్కమాచిన, తన్నకేసీ, తన ముఖాన్ని కప్పేసే కళ్ళకేసీ, గమ్మత్తుగా ఒంపుతిరిగిన తన పెదవులకేసీ, ఆ కృతిలోచిన్న దే అయినా బంగారు వన్నెతో మిసమిసలాడే తన శరీరం కేసీ చూస్తున్నారని తలపోసేది ప్రభ. తలపోయేదేమిటి? నమ్మేది ప్రభ ఇన్నాళ్ళు ఏ ఒక్కరికీ తెలియదు యింతటి అందకత్తె యీ చిన్నయింట్లో పంజరంలో పక్షిలా వుంటూందని. అందుకే యిప్పుడందరూ యింత ఆశ్చర్యంగా ఆమె వునికి అక్కడ నమ్మకం లేనట్లుగా చూస్తున్నారు. పిచ్చివాళ్లు! వాళ్ళందరూ చూడాలనీ, వాళ్ళందరినీ తను చూడాలనీ ఎంత తాపత్రయపడిందో ప్రభ! వీళ్ళకి ఎలా తెలుస్తుంది?

రోజూ ప్రభ చూసే సినేకులలో యితనెంత బాగుంటాడు! చూడాని కెంత బాగున్నాడో అనుకుంది ప్రభ. అమ్మ యింట్లో రామాయణం చదువుకుంటూవుంటే మధ్యాహ్నంవేళ అరుగుమీద నించుని చూస్తూంటే— ఈ వ్యక్తి అదే రోజు వెంట ఎన్నిసార్లు తిరిగేవాడని! నీ కోసం ఈ రోజుమీద యిన్ని సార్లు తిరుగుతున్నాను, నిన్ను రోజూ ఒక్కసారేనా చూడనిపోతే బాగు లేదేమో' అని తనలో చెప్పుకుంటూ? అనుకొనేది ప్రభ.

అదే జరిగింది అతను చెప్పనూ చెప్పాడు. ఆ మాటలు ప్రభ చెవులకి అమృతవర్షంలా తోచనూ తోచాయి. ఆమె హృదయంలో ఏవేవో ఎంతెంత మోదులు చిగురించాయి. శరీరం యావత్తూ వింత పన్నెలు బలుపోపింది. దాని ఫలితమే తానీనాడు ఒంటరిగా యీ పట్నానికి రావానికి కారణం అని అనుకొంటూంటే ఎంత హాయిగా వుందని ప్రభకి. ఎంత పక్కటి పుత్తరం వ్రాశాడని! రైలు టికెట్టుతో సహా ఆ పుత్తరాన్ని అందుకొన్నప్పుడు ప్రభ మూగబోయిన హృదయం సంగీతం పాడింది. అమ్మకి తెలియకుండానే అన్నీ సిద్ధంకాని చల్లగా ప్రయాణం అయింది. రైలు రాకోసం, ఆడవాళ్ళ పెట్టెలో ఎక్కి కూర్చోవడంకోసం ఎదురుచూచి చూచి ప్రభ కళ్లూ, శరీరమూ అలసిపోయాయి. ఆ తెల్లవారుఝామువేళ కొన్నివేల గంటలు గడిచాక కాని రైలు రాలేదనిపించింది. రైలు రానూ వచ్చింది. ప్రభ ఆడవాళ్ళ పెట్టెలో ఎక్కి కూర్చోనూ కూర్చుంది. రైల్లో గంటా గంటన్నర గడిస్తే నాలు పట్నం వెళ్లిపోతుంది. అంతే. ఈ ప్రపంచంలో ఇంత హాయినిచ్చే ప్రయాణాలు యివి అని ప్రభ ఎన్నడూ వూహించనేనాలేదు. ఏమో, నాన్న బ్రతికి వున్నరోజులలో యిలాంటి ప్రయాణాలు ప్రభ వూహలలో మాత్రమే వుండేవి. నాన్నే సరదాగా వుండనిస్తే యీ ప్రయాణం యింత ఉత్సాహం యివ్వలేకపోయేదేమో అనుకుంది ప్రభ. రకరకాల ఆలోచనలతో ఆ పెట్టెలో ఒకమూల కూర్చుంటే....సూర్యోదయపు వన్నెలూ, చల్లగాలీ అన్నీ ఎంతో కొత్తగా వున్నాయి ప్రభకి. కాలం వయసిస్తూన్న గుర్తే లేదు. కాని కాలం స్తంభించిపోలేదు. కాలం పరుగిడుతూనేవుంది. అందుకే ఆ చిన్నపట్టణంనుండి బయలుదేరిన రైలుబండి పెద్దపట్నపు ప్లాటుఫారం మీద పెద్ద గోలచేస్తూ ఆగింది. ఆ ఆగిన కుదుపులో ప్రభవూహావాహిని కట్టడింది. ప్లాటుఫారంమీద కాలూని దిగేవరికి కొంచెం భయంతో శరీరం వణికింది. కాని ధైర్యం మటుకు పోలేదు. మెల్లిగా స్టేషను దాటి బయటికి వచ్చి రిక్షా ఎక్కింది. రిక్షా వాడికి చెప్పింది హోటల్ అడ్రసు. ఆ హోటలు స్టేషన్ కి ఏమంత దూరం కాదు. ఆ హోటలులో మూడో అంతస్తులో ఒక గది. ఎంత శుభ్రంగా వుందని! స్వర్గం అంటే ఇదే అనుకుంది ప్రభ. అతను వస్తాడు. అందాకా తనొక్కరేతే ఉండాలి. తరువాత? తరువాత? ఏముందీ? హాయిగా పెళ్ళి చేసుకొనేదీ, కులాసాగానే వున్నానంటూ అమ్మకు వైరిచ్చేదీ. అంతే దాంతో అన్నీ సర్దుకుంటాయి అని తలపోసింది ప్రభ. ఏవేవో వూహల బరువులో హృదయం బద్దలయేలా కొట్టుకుంటూంది. రైలెక్కేముందు ప్రభకీ ఈ ప్రభకీ ఏమీ పోలికే లేనట్లుగా వుంది. సిగ్గులో గర్వంలో మెరిసిపోయే ఆ ముఖం అద్దంలో చూసుకొంటే....దానిలో ఆతురతతప్ప వేరేమీ కనిపించడంలేదు. బొగోళిక అవధులను దాటి హృదయం ఎక్కడికో తేలిపోతున్నట్లు వుంది.

ఎందరెందరో ఒచ్చిపోయే యీ హోటలు రూములో తను! ఎన్నడూ ఏ కల్మషం అంటని తను! తను చేసింది తప్పువనా? లోకం ఏమనుకుంటుంది?....తప్పేముందీ? లోకం ఏమిటి? ప్రశ్నలూ, సమాధానాలూ ఒకదానివెంబడి వస్తూనేవున్నాయి. పోతూనే వున్నాయి. అలా వస్తున్నట్టూ పోతున్నట్లుకూడా తెలియడంలేదు ప్రభ ఎదురుచూసేదంతా ఒక వ్యక్తి రాక. అంతే. వుండి వుండి ఎవరో తలుపు తట్టినట్లయి వులిక్కిపడేది. కాని అలా ఎవరూ తలుపు తట్టలేదు. అంతా భ్రమే. అలా తలుపువంక చూస్తూ కూర్చుని కొన్ని యుగాలు గడిచాయనిపించింది ప్రభకి. అయినా ఏమిటీవ్యక్తి? ఎందుకింకా రాలేదు? రైల్లో టక్కరి ఎంతో ధైర్యం చేసివచ్చిందే! నేనసుకేనా ఐచ్ఛితుకుని వెడతాడని అనుకొందే, అలా రానూ లేదు. ఏంలేదు. ఇంకా రాకపోయేసరికి ప్రభ మనసున్ను చిమ్మకుమంది. హోటలులో అ రూములో ఎంతో నీటనినుంచి వెడివున్న ప్రభకి ప్రతి అలికిడీనూ అతని పిలుపులాగే వుంది. దూరంనుండి వినవచ్చే ప్రతి చూటా అతని మాటలాగే వుంది. కాని అతనుమటుకు రాలేదు. ఎంతసేపని యిలా ఎదురుచూస్తుంది? ఎంతసేపటికివస్తాడు....ఇలా ఆలోచించుకొంటూనేవుంది ప్రభ. ఈ ఆలోచనలవాహానికి అడ్డుతగులుతూ తలుపు తట్టిన చప్పుడు వినిపించింది. ఉలిక్కి పడింది ప్రభ అతనే ఇంకేవరై వుంటారు? అతనే! తొట్రుపాటుతో, త్వరితగతిని వెళ్ళడానికి బదులు, ప్రభ కాళ్ళు తడబడ్డాయి, ఎలాగో వెళ్ళి తలుపు తీసింది. నిజంగా ఎదురుకుండా అతనే. త్వరగా లోపలికి వచ్చి తలుపువేశాడు. తరవాత ప్రభకేసి ఎంతో ఆప్యాయంగా చూస్తూ, తెలియని ఉత్సాహంతో ఒణికిపోతూన్న ఆమెని కౌగిట చేర్చుకున్నాడు.

వెతుక్కుంటూ వస్తే ప్రమాదం కాదా? తిరిగి వచ్చి యీ పూళ్ళోనే పెళ్ళి చేసుకుందాం. అంతదాకా యిక్కడే ఎందుకు? అందుకే టిక్కెట్లు అవీ సిద్ధంచేశాను" ప్రార్థనా పూర్వకంగా అంటున్నాడు అతను. ప్రభ కదల్లేదు. ముఖం చేతుల్లో కప్పుకొని అలాగే కూర్చుంది. దగ్గిరకి వెళ్ళి ఆమె భుజంమీద చెయిచేశాడు. ప్రభ తత్తళ్లిపడి లేచి నిల్చుంది. ఇంతవరకూ అతని కౌగిలికోసం తహతహలాడిన ప్రభ శరీరం యిప్పు డతని స్పర్శకి జలదరించింది. అదొక అవమానం కింద తోచింది. 'నన్ను తాకకు' అంటూ అరిచింది. దాని కతను చిరునవ్వు నవ్వేడు. 'సరే నే వెడుతున్నాను' అంటూ తిరిగి చూడకుండా అవతలికి వెళ్ళిపోయాడు అతను.

ప్రభ ఆ రూములో ఒంటరిగా కూర్చుని ఆలోచించింది. "ఎవరిది తప్పు" తను తొందరపడిందా? అవును. తీరా అటు అన్నిబంధాలూ తెంచుకొని వచ్చిన తను కొంచం ప్రశాంతంగా మాట్లాడవలసింది. ఇప్పుడు తన గతేం కాను? అతను తిరిగి రాకపోతే?

ఈ ఆలోచనల భయంలో మునిగిపోయిన ప్రభ భయపడ్డట్టు జరగలేదు. అతను కొట్టిపేసట్లోనే తిరిగి వచ్చాడు. అతని ముఖం చాలా ప్రశాంతంగా, ఉత్సాహంగా వుంది. వస్తూనే, చూడు, అనవసరంగా నువ్వు బాధపడ్డావు, నన్ను బాధ పెట్టావు. రేపే ఎలాగో అలాగా పెళ్ళి చేసుకుందాంలే; ఈ ఒక్క రాత్రి కూడా సరదాగా వుండవా ప్రభ ప్రాధేయపడే కంఠస్వరంలో అడిగాడు. ఆ కంఠస్వరం విని అన్నీ మరిచిపోయింది ప్రభ

"నిజంగానా? ఏదీ ఒట్టువెయ్యి" అంటూ చెయ్యి చాపింది. ఒట్టు వేశాడు. కాని చేతిని వదలలేదు. సంతోషంతో అతని హృదయంలో తల దాచుకొంది ప్రభ. ఆమె వెన్ను ఆప్యాయంగా రాస్తూ, "అంతట్లో అంతంత అనుమానాలు పెంచుకుంటా పెంచుకు?" అంటూ గట్టిగా కౌగలించుకొన్నాడు.

ఆ రాత్రి ప్రభ సంతోషానికి మేరలేదు. తెల్లవారితే పెళ్ళి చేసుకుంటాడు. ఇంకెవరూ తనని ఏమీ అనలేరు. అదే ధైర్యంతో అతనికి తన సర్వస్వం అర్పించుకొంది. ఒక్క క్షణం కూడా తనకు దూరంకాకుండా అతన్ని తన కౌగిలిలోనే పుంచుకొంది. ఆ రాత్రి పొద్దాల పరిధుల దాటి పయనించిన ప్రభ, ఇక మీదట నిత్యస్వర్గంలోనే వుండాలనుకొంటూ తలపోసి కనులు మూసింది.

—కనులు తెరచి చుట్టూ కలియచూసేసరికి బాగా తెల్లవారిపోయిందని తెలుస్తూంది కిటికీలోంచి ఎండ మంచంమీద పరుచుకొంది. ఆప్యాయంగా అతన్ని కౌగిట చేర్చుకొందామని చెయ్య చాపింది. అక్కడ అతను లేడు. తిరిగి చూసింది. నిజంగానే అతను లేడు. కిందికి వెళ్ళివుంటాడు అనుకొంది, కాని ఏదో తెలియని భయం ఆమెను ఆవహించింది. ఏమో అతను వెళ్ళిపోతే? ఈ ఆలోచన రాగానే త్వరగా లేచింది ప్రభ కాలకృత్యాలు తీర్చుకొని కూర్చుంది అతనికోసం. నిజమే అతను వెళ్ళిపోయాడు, లేకుండే. రాత్రంతా ఒక్క క్షణమేనా తనిని వదలని అతను, తెలవారకుండానే వెళ్ళి యింత పొద్దుపోయినా రాకుండా వుంటాడా? వూహించుకొన్నకొద్దీ భయంగా వుంది. అదే భయంతో కొంచంసేపు నడుము వాలుద్దామని మంచం దగ్గిరకి వెడితే, రాత్రి గుర్తుకివచ్చి సిగ్గుతో కృంగిపోయింది. హఠాత్తుగా ఆమె కళ్ళు దిండుపక్కన వున్న కవరుమీద పడ్డాయి. ఆత్రంగా తీసింది. మూడు పదిరూపాయల నోట్లు ఓ చిన్న పుత్తరం వున్నాయి దాల్లో. అతనే వ్రాశాడు. వివాహం చేసుకొనే కోర్కె స్తోమతూకూడా లేవు నాకు ఏదోనువ్వు నన్ను. నిన్ను నేనూ కోరుకొన్నాం. అనుభవించాం. యిక మరచిపో. ఈ డబ్బుతో మీ వూరికి టిక్కెట్టుకొని యింటికి వెళ్లు. ఇలాంటి యీ ప్రపంచంలో సర్వ సాధారణమే. దీనిని గురించి నువ్వు ఆంతర్యంలో బాధ పడక్కర లేదు. పేరూ లేదు. వూరూ లేదు. అంతేరాశాడు. అది చదివిన ప్రభ అచేతనంగా వుండిపోయింది.

గోడగడియారం దగ్గిర దగ్గిర పదిగంటలు చూపులోంది. గడచిన ఇరవైనాలుగు గంటలలో తన జీవితంలో ఎంత మార్పు! ఇప్పుడింకేం చేయడానికీ తోచలేదు ప్రభకి. తెచ్చిన చిన్న సూట్ కేసు సర్దేసుకొని గబ గబ మెట్లుదిగి పేవుమెంటుమీదకి వచ్చింది. ఎటు పోవటం? ఏ ఆలోచనా తోచక అలాగే నడుస్తూంది. ఎన్నడూ ఇంతకుముందు ఒక్కటి ఒంటరిగా రాని ప్రభ, యిన్నాళ్లూ ఏ కల్మషం అంటని ప్రభ ఈనాడు లోకం దృష్టిలో పతిత; చెడిపోయిన అమ్మాయి. ఎక్కడో ఆలోచనలో మునిగి నడిచిపోతున్న ప్రభని ఎవరో పిలిచారు తలెత్తి చూసింది. పోలీసు. ప్రభకి భయం వేసింది. నువ్వు వచ్చింది - లోపలుపక్కన పేవుమెంటుమీద నడిచిపోతున్న తనను పోలీసు అడిగాడు!

"ఎందుకూ?" అడిగింది.

"[illegible] ఎక్కడికీ [illegible] ఎవరితో వచ్చావు" అగాడు పోలీసు.

"నీకెందుకు?" కటువుగా అంది ప్రభ.

"నా కెందుకులే. పేజిస్ట్రేటుకే చెప్పుగాని, రా" అన్నాడు పోలీసు. కోర్టు. పేజిస్ట్రేటు అంటే కాళ్ళు వణికాయి ప్రభకి. అయినా పోలీసువెంట నడిచింది. రోడ్డుమీద అందరూ తనకేసే చూస్తున్నట్లు. నవ్వుకొంటున్నట్లు అనిపించింది.

కోర్టులో మేజిస్ట్రేటు అన్నీ అడిగాడు. చివరికి విజిలెన్సు హోములోకి పెయిన్ చెయ్యమని ఉత్తర్వు చేశాడు.

విజిలెన్సు హోములో ప్రభకి సహచరులకి కొదువలేదు. చాలామంది తనలాగే మోసపోయినవాళ్లే. మగవాళ్ళంతా యింతే కాబోలు అనుకుంది ప్రభ. విజిలెన్సు హోము సూపరెంటు అమ్మకి ఉత్తరం వ్రాసింది తను వస్తానని, తన కూతుర్ని జాగ్రత్తగా చూచుకోమని ఉత్తరం వ్రాయించిందట అమ్మ. అమ్మ వస్తుందా? తనని స్థితిలో చూచి అమ్మ ఏమంటుంది? తనని యింటికి తీసుకువెళ్ళి ఏం చేస్తుంది అమ్మ? ఈ ఆలోచనలతోపాటే దుఃఖం కూడా పొంగి పొరలింది ప్రభకి.

పట్నానికి ఎన్నడూ వంటరిగా రానిది వచ్చింది; పట్నంలో ఎలావుంటుందో చూచింది యిక తనకి మిగిలింది- యిలా వచ్చినందుకూ చూచినందుకూ వళ్ళాత్తాపమే. ఈ పశ్చాత్తాపంతో ప్రభచేసిన పాపం ప్రాక్షాళితం కాలేదా? ప్రభకి యింకెవరి హృదయంలోనూ స్థానం లభించదా? అని ప్రశ్నించుకొంటే లోకంలో ఆడవాళ్ల అంతటి సానుభూతి దొరుకుతుందా అంటూ నవ్వుతారు కొందరు. కాని కాలంగడుస్తున్నకొద్దీ, వతితల హృదయాలలోని గాయాలు మానుతున్నకొద్దీ లోకంలో సానుభూతికి కొదువలేదని తెలుసుకుంటారు. నిరాశావాదులుకాదు ఈ నిజాన్ని తెలుసుకొనేది—ఆశావాదులే. ప్రభ అటు ఆశావాదీ కాదు-నిరాశావాదీ కాదు. అందుకే అమ్మకి ఇంకా తనమీద ప్రేమ వుందంటే నమ్మలేకుండా వుంది; నమ్మకుండానూ వుండలేకపోతూంది.

కాలంతోపాటే ప్రభ జీవితం సాగుతూంది. అమ్మవచ్చి ప్రభని ఇంటికి తీసుకువెడుతుంది. చుట్టాలకీ ఎక్కాలకీ అమ్మాయి పట్నపు వింతలు చూడబోయిందని చెబుతుంది. తనకు జరిగిన అవమానాన్ని మరిచిపోయి తనని ప్రేమించే హృదయంకోసం అన్వేషణ ప్రారంభిస్తుంది. ప్రభ హృదయం. ఇది ప్రకృతి సహజం. అదే మానవ జీవితం, మానవ జీవితంలో అవమానానికి స్థిర స్థానంలేదు. ఉండే వుంటే ఏ స్త్రీ అంతకాలం బ్రతకదు, ఏపురుషుడూ అంతకాలం బ్రతకడు. నిజం అంటే, అదే మానవ జీవితం.

స్వాగతం
విద్వాన్ బులుసు వేంకటేశ్వరులు, బి. ఎ.
★
"మన్మథ!" రమ్ము, రమ్ము, సర
మమ్ముగు శాంతిని మాకు నిమ్ము, సం
వన్మహనీయ మాసటు కృ
పామతిఁ జూడు మహాంధ్ర దేశమున్,
సన్మధురంబుగా సరస
సమ్మతిఁ గోయిల పూవుఁ బోండ్లు శ
శ్వన్మధు గీత నృత్యముల
స్వాగత మిచ్చు వసంత వేళలన్.

అంధ్రదేశంలో మా అభిమాను లందరికీ నూతన సంవత్సర
అభినందనలు
"గంగా బ్రాండ్" మాత్రమే అడగండి
కలర్ కోటింగులు, కలర్ పర్నింగులు, ప్రింటెడ్ చీరలు, చిట్టు, ధోవతులు, తువాళ్లు, లుంగీలు అన్ని పైజాలలో దొరకును.
గంగా బ్రాండ్ వస్త్రములు దిగువ లక్షణాలు కలిగివున్నవి:
* చేనేత వస్త్రాలలో మిక్కిలి అందమైనవి.
* నేతలలోను, డిజైనులలోను మిల్లు గుడ్డలతో సాటికి నూరుపాళ్లు సమానంగా నేయబడినవి.
* అందువల్ల అందర అభిరుచులకు తగినవి.
* మధ్యను తిరిగతి, చీడ తిరగతి ప్రబల గుడ్డల అవసరములను పోడిమి గాను, ఎక్కువ మన్నిక గాను తీర్చును.
ఒకసారి వాడితే తెలుస్తుంది
ఎన్. అన్నామలై మొదలియార్
గంగా బ్రాండ్ గుడ్డలు తయారుచేయువారు
ఫోర్ట్, ఊరోడ్. మద్రాస్ సేట్.

ఉగాది శుభసమయాన మా కాతాదార్లకు, అభిమానులకు
మా శుభాకాంక్షలు
"వుయ్యూరు సోడా గ్యాస్"
ఖ్యాతిగాంచిన "వుయ్యూరు సోడా గ్యాస్" సరసమయిన ధరలకు వలయునంతి సప్లయి చేయబడును. మీ వేసవి అవసరములను పూర్తిగ తీర్చగల్గిన దొక్క "వుయ్యూరు గ్యాస్" మాత్రమే. యితర రకములకుపోయి ఆశాభంగం చెందవలదు.
సరసమయిన ధరలు—క్రమపద్ధతిని సరఫరాలు—సరకు నాణ్యత—మా వ్యాపార లక్ష్యములు.
క్రిష్ణా ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
వుయ్యూరు P. O. :: క్రిష్ణా జిల్లా.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్
స్థాపితం: 1923
ప్రధాన కార్యాలయము—మచిలీపట్టణము.
చెల్లింపబడిన మూలధనము మరియు రిజర్వులు రు. 38,56,000
అమలుసందున్న వ్యాపార మొత్తము రు. 7,50,00,000 మించినది.
మద్రాసులోని శాఖలు
322-23, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
77, కనేరీ వీధి, మైలాపూరు, మద్రాసు-4.
87, త్యాగరాయ రోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు-17.
కర్నూలు ఆఫీసులు
1/9 ఫ్లెయిన్ బజారు పేట లెజిస్లేచరు శెక్రటేరియట్ భవనము-
(ఈ బ్రాంచీ ఆఫీసు అసెంబ్లీ సెషన్సు జరుగుచున్నంతకాలము తెరచియుంచబడును)
మరియు ఆంధ్రరాష్ట్రమందంతటా, బళ్లారిపట్టణంలోను బ్రాంచీలు, సబ్ ఆఫీసులు మరియు
లండన్ ఏజెంట్లు
బార్క్లేస్ బ్యాంకు లిమిటెడ్, చీఫ్ ఫారిన్ బ్రాంచి,
108, పెన్ స్ట్రీట్, లండన్, ఇ. సి-3
సేవింగ్సు డిపాజిట్లు [illegible] రు 2-8-0 వడ్డీ చొప్పున నిలువల మీదను, కార్యస్థిరత్వతకు సంవత్సరమునకు రు 0-8-0 వడ్డీ చొప్పున రోజువారి నిలువలందును అంగీకరించబడును
ఫిక్సెడు డిపాజిట్లు ఆకర్షణీయమైన వడ్డీరేట్లకు 3 6, 9, 12, 24 మాసములు అంగీకరించబడును. మూడు సంవత్సరముల క్యాషు సర్టిఫికెట్లు 100 కి రు. 89/- చొప్పున యివ్వబడును. బంగారు వస్తువులమీద, గవర్నమెంటు పత్రములమీద, బులియను మరియు తదితర ఆహార దినుసులమీద అప్పులు యివ్వబడును.
చెక్కులు, హుండీలు వసూలుచేసి పెట్టబడును. ఫారిన్ ఎక్స్ఛేంజి సహా అన్ని రకముల బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.
తాడేపల్లి శ్రీరాములు, మేనేజింగు డైరెక్టరు.
ఏలేశ్వరపు రామచంద్రమూర్తి, ఎం. ఏ., బి. ఎల్. ఐ. ఐ. బి., జనరల్ మేనేజరు.

నాలుగు ఔషధములు కలిసినది
అనాసిన్ విజ్ఞాన శాస్త్రయుక్తంగా నాలుగు మందులు కలియకతో తయారింపబడినది. త్వరితంగా బాధనివారణ యిచ్చుటకు కారణం ఇందులో కలిసియుండు ఈ ఔషధములే:
1 క్వినైన్: అధిక శక్తి నిచ్చు ఔషధమని మరియు జ్వరనివారణీయని ప్రఖ్యాతిగాంచిన ఔషధ సమ్మేళనం. జ్వరాన్ని తగ్గించడంతో పాటి లేనిది.
2 కసిన్: బలహీనానికి మరియు చిక్కిపోయిన వారులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3 ఏనాసిటిన్: తీవ్రమైన బాధా నివారణి మరియు జ్వర నివారణీయని ఖ్యాతిచెందినది.
4 అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: ఇది కంనొప్పి, మరియు అలాటి వివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగపడుచున్నది.
వైద్యశాస్త్ర రీత్యా లేక సమ్మేళన శక్తి లేక అనాసిన్ మాత్రం, త్వరితంగాను, నిరపాయంగాను, దృఢంగాను, బాధలనుండి, తలనొప్పి, జలుబు జ్వరం, దంతపు పోట్లు, కండరముల పోట్లు, వాయువు నొప్పులు మొదలగు బాధలను నివారించును.
ఎల్లప్పుడును
అనాసిన్
బిళ్లలే
కావలేననికోరండి

2 మాత్రలకంటే ఎక్కువగాను మరియు 3 మాత్రలకంటే తక్కువగాను ఉపయోగించరాదు.